క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన



గుల్లేపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో అప్పలరాజు, ఎంఈవో ప్రసాద్

కె.కోటపాడు: ఈ నెల 13న జరిగే ఎన్నికల సమయానికి పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తి కావాలని ఎంపీడీవో అప్పలరాజు, ఎంఈవో డీవీడీ ప్రసాద్ తెలిపారు. గుల్లేపల్లి, చౌడువాడ గ్రామాల్లో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం వీరు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు సిబ్బంది ఆదివారం చేరుకుంటారన్నారు. ఈవీఎంలను భద్రపర్చేందుకు ప్రత్యేక గదులు కేటాయించాలని బీఎల్వోలకు సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, మరుగుదొడ్లను పరిశీలించారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.రామునాయుడు, వీఆర్వో సూర్యనారాయణ పాల్గొన్నారు.

వెన్నెముక బాధితునికి రూ.10 వేల సాయం



కామేశ్వరరావుకు సహాయమందిస్తున్న సంస్థ సభ్యులు

రావికమతం: ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తున్న కొత్తకోట స్నేహాంజలి ఫర్ ఫోర్ ఆర్గనైజేషన్ సభ్యులు మరో సాయం చేశారు. వెన్నెముక సమస్యతో ఆపరేషన్ చేయించుకుని నిస్సహాయస్థితిలో ఉన్న ఎం.కామేశ్వరరావుకు శుక్రవారం రూ.10 వేల సాయం అందజేశారు. చిన్న వయస్సులోనే వెన్నుముక నొప్పితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడటంతో తమ వంతు సాయంగా నగదు అందించామని వారు తెలిపారు.

రావికమతంలో భారీ వర్షం



దుకాణాల్లోకి నీరు చేరడంతో ఇంజన్ ద్వారా తోడుతున్న దృశ్యం

రావికమతం/రోలుగుంట: శుక్రవారం భారీ వర్షం కురిసింది. గాలులు లేకుండా ఏకధాటిగా గంట పాటు కురవడంతో రావికమతం, కొత్తకోట తదితర గ్రామాల్లో వీధి కాలువలు ఉప్పొంగి రహదారులపై నుంచి ప్రవహించాయి. కొత్తకోటలో కోటవీధి రామ మందిరంలోకి పెద్ద ఎత్తున నీరు చేరింది. రోలుగుంటలో ఓ మోస్తరు పాటి వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండ కాసింది. ఆ తర్వాత ఉన్నపళంగా వర్షం కురిసింది. దీంతో వేసవి దుక్కులకు ఈ వర్షం ఎంతో మేలు చేకూరుస్తుందని ఆనందం వ్యక్తమవుతోంది.

ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడుకే మద్దతు



దేవరాపల్లిలో ప్రచారం చేస్తున్న బూడి రమణమ్మ

దేవరాపల్లి: తమ గ్రామానికి ఎంతో మంచి చేసిన ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకే తమ సంపూర్ణ మద్దతని దేవరాపల్లి ప్రజలు స్పష్టం చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధకు మద్దతుగా శుక్రవారం రాత్రి బూడి రమణమ్మ ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎన్నడూ లేని విధంగా దేవరాపల్లిలో చేసిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా కాలి నడకన సైతం రాకపోకలు సాగించలేని బురదరోడ్లను తారురోడ్లుగా నిర్మించారన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త మహిళా కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి వరలక్ష్మి, వేచలపు వాణి, గంగవంశం రజనీ పాల్గొన్నారు.

సెజ్‌లు తెచ్చి ఉపాధి కల్పిస్తా

- ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశా
- నష్టాల్లోని గోవాడ సుగర్ ఫ్యాక్టరీని గాడిన పెట్టా
- కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తా
- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పిస్తా
- మరో అవకాశమిస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తా
- సాక్షితో చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ



కరణం ధర్మశ్రీ

చోడవరం: ఐదేళ్లలో చోడవరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇప్పటి వరకూ రూ.3 వేల కోట్లతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశా. గత టీడీపీ హయాంలో పదేళ్లపాటు నియోజకవర్గంలో రహదారులన్నీ పూర్తిగా దెబ్బతింటే, కొత్తవి వేశాం. మైదాన గిరిజన గ్రామాలతోపాటు అన్ని గ్రామాల్లోనూ రూ.200 కోట్లతో పూర్తిస్థాయిలో మంచినీటి సౌకర్యం కల్పించాం. సంక్షేమ పథకాలన్నీ నియోజకవర్గ ప్రజలందరికీ పార్టీలకతీతంగా అందించాం. అన్ని గ్రామాలకు లింకురోడ్లు వేసి అంతర్గత రహదారి సౌకర్యాలను మెరుగుపరిచాం. అని వైఎస్సార్‌సీపీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ అన్నారు. శుక్రవారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మరిన్ని వివరాలు...

• గిరిజన గ్రామాల్లో సోలార్ విద్యుత్‌తో తాగునీటి సౌకర్యం

విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురైనా మంచినీటికి ఇబ్బంది కలగకూడదని రోలుగుంట, రావికమతం మండలాల్లో 46 గిరిజన గ్రామాలకు సోలార్ విద్యుత్ సౌకర్యంతో మంచినీటి ట్యాంక్‌లు ఏర్పాటు చేశాం. రెండోసారి గెలిచిన వెంటనే గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాను.

• గ్రామంలోకే ప్రభుత్వ సేవలు తెచ్చాం

గ్రామ సచివాలయాల వ్యవస్థతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్వరాజ్య పాలన తీసుకొచ్చారు. అన్ని సేవలు గ్రామాల్లోనూ పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకున్నారు. రైతులకు ఆర్బీకేలు నిర్మించి వాటి ఎటువంటి కష్టాలు లేకుండా చేశారు. విత్తనాలు, ఎరువులు ఇలా ఒకటేమిటి అన్ని రైతు సేవలు సులభతరం అందుతున్నాయి.

• ప్రతి ఇంటికీ ప్రభుత్వ లబ్ధి చేకూర్చాం

నవరత్నాలతోపాటు ప్రతీ ఇంటికీ ప్రభుత్వం తరపున ఎంతోకొంత లబ్ధి చేకూర్చాం. 5,465 మందికి ఇంటి స్థలాలు, ఇళ్లు ఇచ్చి పక్కాగృహాలు నిర్మించాం. మళ్లీ తనను గెలిపించాలని, రానున్న రోజుల్లోనూ చోడవరం నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాను.

• ఆర్నెల్లోనే బీఎన్‌రోడ్డు పూర్తి చేస్తాం

నేను రెండోసారి గెలిచిన ఆరు నెలల్లోనే అసంపూర్తిగా ఉండిపోయిన బీఎన్‌రోడ్డు నిర్మాణం పూర్తిగా నిర్మించడంతోపాటు ఇప్పటికే శిథిలమైన వడ్డాది, గోవాడ, విజయరామరాజుపేట వంతెనలను కొత్తగా నిర్మిస్తాం. బీఎన్ రోడ్డుకు రెండేళ్ల క్రితమే నిధులు మంజూరు చేయిస్తే, కాంట్రాక్టరు నిర్లక్ష్యంతో పనులు జాప్యమయ్యాయి. ఈ రోడ్డుకు కేంద్రం నిధులు ఇవ్వడం వల్ల ఆయనపై చర్యలు అవకాశం లేకపోయింది.

• యువతకు ఉద్యోగ అవకాశాల కోసం ఎస్‌ఈజెడ్

చోడవరం, బుచ్చెయ్యపేట మండలాల్లో ఎస్‌ఈజెడ్‌లను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపర్చుతాను. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తాను.

• గోవాడ సుగర్ ఫ్యాక్టరీ అభివృద్ధి

రైతులకు జీవనాధారమైన గోవాడ సుగర్ ఫ్యాక్టరీని అభివృదిద్ధ చేయడానికి అన్ని చర్యలు చేపట్టాం. రూ. 100కోట్లతో ఇథనాల్ పరిశ్రమలు ఏర్పాటు చేసి ఫ్యాక్టరీని మరింత అభివృద్ధి చేస్తాం. గత టీడీపీ హయాంలో రూ.175 కోట్లతో నష్టాలు ఉండగా, వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఆ లోటును పూడ్చి రైతులకు ఇబ్బంది లేకుండా మూడు విడతలుగా చెరకు రవాణా బిల్లులు చెల్లించాం.

• సాగునీటి ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యం

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా రైతులకు సాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తాను. రైవాడ కుడికాలువ లైనింగ్ పనులు పూర్తిచేసి దిగువన చోడవరం మండలం లక్కవరం, జుత్తాడ, గజపతినగరం, చోడవరం, రేవళ్ల గ్రామాల రైతులకు సాగునీటి సమస్య పరిష్కరిస్తాను.

• విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి

గ్రామీణ ప్రాంతమైన చోడవరంలో మరింత ఉన్నత విద్యాప్రమాణాలు మెరుగుపర్చేందుకు అవసరమైన కాలేజీలు తెస్తాను. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయిస్తాను. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రానున్న కాలంలో మరింతగా పనిచేస్తాను.

సాక్షి ఇంటర్వ్యూ

విద్యా హబ్‌గా మాడుగుల

- సాంకేతిక పాఠశాలల ఏర్పాటుకు కృషి
- పూర్తి స్థాయిలో సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి
- పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తా
- మోడల్‌గా ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దుతా
- సాక్షితో వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ



ఈర్లె అనురాధ

మాడుగుల: 'గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చింది. ఇలా ఏ ప్రభుత్వం దేశ చరిత్రలో చేయలేదు. నా తండ్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఐదేళ్లలో మాడుగుల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. అదే బాటలో నేను నడుస్తాను. ప్రతి గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాను. విద్యా హబ్‌గా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. పుష్కలంగా ఉన్న సాగునీటి వనరులను పూర్తి స్థాయిలో రైతులు వినియోగించుకునేలా కృషి చేస్తాను'. అని వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. శుక్రవారం సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మరిన్ని వివరాలు...

• కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తా

మాడుగుల నియోజకవర్గంలో 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. నా తండ్రితో కలిసి నాలుగు మండలాల్లో వారి కష్టాలు స్వయంగా చూశాను. ఇప్పటికే జగనన్న రైతులకు రైతు భరోసా సాయం ఇస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి సాగుకు సంబంధించి మెరుగైన సేవలందిస్తున్నారు. నా తండ్రి ముత్యాలనాయుడు కృషితో రూ.87.40 కోట్లతో పెద్దేరు జలాశయం ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తయితే 20 వేల ఎకరాలకు రెండు నియోజకవర్గాల్లో సాగునీరందుతుంది. నాలుగు జలాశయాలను ఆధునికీకరించి ప్రతి నీటి బొట్టు సాగుకు మళ్లించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తాను. మాడుగులలో మాదిరిగా మిగిలిన మండలాల్లోనూ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటాం. మాడుగుల మార్కెట్ కమిటీకి భవనాలు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తాను.

• ప్రతి మేజరు పంచాయతీలో మహిళా మార్టు

జగనన్న మహిళలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ఆదుకుంటున్నారు. మహిళల అభివృద్ధి కోసమే మాడుగుల టికెట్ నాకు ప్రకటించారు. అమ్మఒడి, చేయూత, జగనన్న ఇల్లు, తదితర పథకాలు మహిళలకు అందజేసి ఆదుకుంటున్నారు. నియోజకవర్గంలో మహిళలే ఎక్కువగా ఉన్నందున వారికి ఎలాంటి కష్టమొచ్చినా వెనుకాడేది లేదు. వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రతి మేజర్ పంచాయతీలో మహిళా మార్టు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా.

• మహిళా కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తా

మాడుగులలో డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా ఐటీఐ, పాలిటెక్నికల్ కళాశాలలను ఏర్పాటు చేయిస్తా. యువతకు వృత్తి విద్యా కోర్సులు స్థానికంగా అందుబాటులోకి రావడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. నియోజకవర్గంలో ఒక మహిళా కళాశాల ఏర్పాటు చేయాలని అడుగుతున్నారు. ప్రజలు ఆశీర్వాదంతో అది కూడా పూర్తి చేస్తాను

• మైదాన గిరిజనులకు ఐటీడీఏ రాయితీలు

వైఎస్సార్‌సీపీ పాలనలో మైదాన ప్రాంత గిరిజన గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయి. అయితే ఏళ్ల కాలంగా ఐటీడీఏ రాయితీలు ఇక్కడ గిరిజనులుకు ఇంకా అందటంలేదు, వాటిపై దృష్టి పెడతాను.

• యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ

నిరుద్యోగులు కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తాను. వృత్తి విద్య నైపుణ్య శిక్షణ అందజేసి స్వశక్తిపై ఎదిగేందుకు కృషి చేస్తాను. ముఖ్యంగా నక్కపల్లి, అచ్యుతాపురం, రాంబిల్లి సెజ్‌ల్లో కంపెనీ యజమానులతో మాట్లాడి అక్కడే ఉద్యోగవకాశాల కల్పనకు కృషి చేస్తాను.

• వలసల నివారణకు చర్యలు

నియోజకవర్గంలో సన్న, చిన్నకారు రైతులు అధికంగా ఉన్నారు. వ్యవసాయ రంగానికి ఉపాధి నిధులు జోడించినట్లయితే వీళ్లైనంత మందికి ఎక్కువ పని కల్పించి వలసలు నివారించవచ్చు. వ్యవసాయంలో మరింత ప్రోత్సాహం అందిస్తే వలసల నివారణ వాటంతటవే ఆగిపోతాయి.



వీరనారాయణంలో పథకాల గురించి వివరిస్తున్న నాయకులు



సత్యవరంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు





ఎం. కోడూరులో ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న నాయకులు



విజయరామరాజుపేటలో కరపత్రాలు పంచుతున్న పార్టీ నాయకులు



దిబ్బిడిలో ఓటు వేయడంపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

టీడీపీని భూస్థాపితం చేయండి

- జోరువానలోనూ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ ప్రచారం



ప్రచార సమయంలో బాలుడిని ఎత్తుకున్న ధర్మశ్రీ



చోడవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



బుచ్చెయ్యపేటలో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: మాయమాటలతో పబ్బం గడుపుకునే తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అయ్యేలా ఈ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి ఆయన వడ్డాది మేజర్ పంచాయతీ, బుచ్చెయ్యపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత టీడీపీ పాలనలో ఆడపిల్ల పుడితే లక్ష రూపాయిలు వేస్తానన్న చంద్రబాబునాయుడు ఒక్కరికైనా వేశారా అని ప్రశ్నించారు. వడ్డాదిలో కల్యాణ మండపం నిర్మిస్తానని, అర్హత ఉన్న వారందరికీ ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బుచ్చెయ్యపేటలో సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ దొండా కన్నబాబు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, కోఆపరేటివ్ అధ్యక్షుడు సుంకరి శ్రీను, ఎంపీటీసీలు కోరుకొండ లీలావతి రమణ, ఇంటి అప్పారావు, మాజీ సర్పంచ్ సుంకరి గాంధీ, జీకే సత్తిబాబు, సీరా అర్జున పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని పట్టించుకోని టీడీపీ అభ్యర్థి

చోడవరం: చోడవరం పట్టణంలోని దుర్గాకాలనీ, సిటిజన్ కాలనీ, దుద్దువీధి, యడ్లవీధిలో ధర్మశ్రీ ప్రచారం చేశారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉండి ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేయని, నాలుగేళ్లుగా నియోజకవర్గం ప్రజలను పట్టించుకోని టీడీపీ అభ్యర్థి రాజు ఏమి చేస్తానని ఇప్పుడు ప్రజల్లోకి వస్తున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ మారిశెట్టి విజయశ్రీకాంత్, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవరపల్లి సత్య, పందిరి శ్రీనువాసరావు, సచివాలయ కన్వీనర్ సిద్దాబత్తుల వాసు, ఎంపీటీసీ పాట్నూరు అరుణ పాల్గొన్నారు.

రోలుగుంట: చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మండుటెండలో ఇంటింటా తిరుగుతూ అభివాదం చేస్తూ ఐదేళ్లలో చేసిన సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. అనంతరం ప్రచార రథంపై ధర్మశ్రీ ప్రసంగిస్తుండగా వర్షం కురవడం మొదలైంది. తడుస్తూనే ఆయన ప్రచారం చేశారు. కొమరవోలు, పడాలపాలెం, లగుడు కొత్తూరు, వెలంకాయలపాలెం, రాజన్నపేటలో జరిగిన ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పోతల లక్ష్మీరమణమ్మ, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు పోతల లక్ష్మీశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ మద్దు తాతబాబు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకట్రావు, సర్పంచ్‌లు గొర్లె రమణమ్మ, పొచిలి సత్యవతి, బంటు సూర్య సన్యాశిదేముళ్లు, వైస్ ఎంపీపీ దోసపత్ని వరలక్ష్మి, పార్టీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, ఆ పార్టీ మండల యువజన శాఖ అధ్యక్షుడు దోసపత్ని రాజు, పంచాడ చినరాయుడు, పడాలమ్మ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్‌కు మద్దతివ్వండి

- సంజీవపురంలో మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ ప్రచారం



సంజీవపురం ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ



ప్రచార వాహనంపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ



ప్రచారానికి తరలివచ్చిన జనం

దేవరాపల్లి: పేదల పక్షపాతి సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించాలని మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. ఎ. కొత్తపల్లి పంచాయతీ శివారు సంజీవపురంలో శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఎ. కొత్తపల్లి పంచాయతీ సహా శివారు గ్రామాలను సైతం ఎనలేని అభివృద్ధి చేసిన బూడి ముత్యాలనాయుడును ఎంపీగా, ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. అవ్వాతాతలకు ఇంటి వద్దే పింఛన్లు అందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలు నమ్మిపోవద్దని సూచించారు. గ్రామాలపై కనీస అవగాహన లేని స్థానికేతరులైన బీజేపీ, టీడీపీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, ఉప సర్పంచ్ పండూరు సరువునాయుడు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి నిరంతర కృషి

మాడుగుల రూరల్: ముస్లింల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. శుక్రవారం కె.జె.పురంలో ముస్లింల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ కొనసాగిస్తామని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికీ ప్రకటించారన్నారు. ఐదేళ్ల పాలనలో ఇమామ్‌లకు గౌరవ వేతనాలు, షాదీ తోఫా వంటి సంక్షేమ పథకాలు అందించి ఆదుకున్నారన్నారు. ఈ ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాడుగుల, చీడికాడ మండలాల కోఆప్షన్ సభ్యులు అహ్మద్ ఉన్నీషా, షేక్ సూర్యనారాయణ, స్థానిక మసీదు అధ్యక్షుడు షేక్ సూరిబాబు, సర్పంచ్ జామి రమణబాబు, నాయకులు కాళ్ల రాము, కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు, పరిమి కాసుల జగ్గారావు, పెంటకోట మాలినాయుడు, ఆడారి శంకర్, ఆడారి మహలక్ష్మినాయుడు, కాళ్ల జగన్ పాల్గొన్నారు.

– చౌడువాడ, ఆర్.వై.అగ్రహారంలో ప్రచారం

కె.కోటపాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వివక్ష చూపకుండా ప్రతి కుటుంబానికి మేలు చేశారని మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. చౌడువాడ, ఆర్.వై.అగ్రహారం గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రెండు గ్రామాల్లో ప్రజలు పూలుజల్లి హారతులిచ్చి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సహకారంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చౌడువాడలో రూ.16 కోట్లతో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు. చౌడువాడ–మల్లంపాలెం గ్రామాల మధ్య చిట్టిగెడ్డపై రూ.2.40 కోట్లలతో వంతెన పనులు చివరిదశకు చేరుకున్నాయని వివరించారు. చౌడువాడ పీహెచ్‌సీని రూ.1.60 కోట్లతో నూతన భవన నిర్మాణంతోపాటు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ నెల 13న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా ముత్యాలనాయుడుకు, ఎమ్మెల్యేగా తనకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఆకుల సాయిప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజి శ్రీను, సచివాలయ కన్వీనర్ వారాధి అప్పారావు, వార్డు మెంబర్లు చల్లా సురేష్, వంటాకు రామునాయుడు, వంటాకు గోవిందరావు, బొడ్డు దేముడుబాబు, అప్పలకోటి, మల్లునాయుడు, ధనిమిశెట్టి అప్పారావు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం



వి.సంతపాలెం రైతుల సమావేశంలో సచివాలయ కన్వీనర్ దేముడునాయుడు



వాలాబులో డమ్మీ ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న పార్టీ శ్రేణులు



దాలివలసలో ఓటు వేయాలని మహిళలను కోరుతున్న దేముళ్లు, రామునాయుడు

కె.కోటపాడు: సీఎం జగన్ పాలనలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగిందని సర్పంచ్ భూమిరెడ్డి దేముళ్లు, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రామునాయుడు అన్నారు. దాలివలసలో మహిళలను కలిసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ముత్యాలనాయుడు, అనురాధలకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. వి.సంతపాలెంలో గ్రామ సచివాలయ కన్వీనర్ లెక్కల దేముడునాయుడు రైతులతో సమావేశం నిర్వహించారు.

డమ్మీ ఈవీఎంలతో అవగాహన

దేవరాపల్లి: తామరబ్బ, వాలాబు, కాశీపురం తదితర గ్రామాలలో డమ్మీ ఈవీఎంలతో ఓటు వేసే విధానంపై వైఎస్సార్‌సీపీ సమగ్రంగా అవగాహన కల్పించారు. తామరబ్బ సర్పంచ్ టోకురి రామకృష్ణ, గుమ్మడపు మహేష్, కడారి రాజు, పోడెల నానిబాబు, బాణం రాంబాబు పాల్గొన్నారు.